గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్రప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

జగిత్యాల, జూన్ 6 : జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహణ, వానకాలం పంట నీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై కలెక్టర్లతో ఆమె గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, అధికారులు గ్రూప్ 1 పరీక్షకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలోని 1,99,599 గృహాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు టీంలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో స్థానిక.సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, అదనపు ఎస్పీ వినోద్ కుమార్, వివిధ శాఖల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టీఎన్జీవోల శుభాకాంక్షలు


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవోస్ నాయకులు

జగిత్యాల టౌన్, జూన్ 6 : పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి మిర్యాల నగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు రవికుమార్, రాజేశం, సుగుణాకర్, మధూకర్, భాస్కర్, శంకర్, శ్రీనివాస్, ఆయూబ్, కిరణ్, శ్రీకాంత్, మమత, శైలజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ ఉపాధ్యాయులతో విద్యార్థులు

భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2006-07 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. సహభంక్తి భోజనాలు చేశారు. ఇక్కడ అప్పటి ప్రధానోపాధ్యాయుడు లింగారెడ్డి, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, శరత్, గంగాధర్, వెంకటేశ్వర్లు, తిరుమల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

-మేడిపల్లి, జూన్ 6

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Karimnagar-Hyd Highway Road, R.K.Colony Residential & Commercial 6 Guntas Plots are available. Contact on: 7780646886.
NT-327730

CHANGE OF NAME
I CH LATHA W/o ARMY No: 15331620H, Rank: HAV Name: Cherala Chiranjeevi, R/o. H.No. 7-31, Vill: Mallannapalli, Post: Rachapalle, Mandal: Ellandakunta, Dist: Karimnagar, State: Telangana, Pin: 505475, have changed my name from CH LATHA to CHERALA LATHA vide Affidavit sworn Before M SADAIAH Notaty, Jammikunta date: 1-6-2024.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఇటుక ట్రాక్టర్ ఢీకొని బాలుడి దుర్మరణం

మేడిపల్లి, జూన్ 6: ఇటుక ట్రాక్టర్ ఢీకొని 18 నెలల ముక్కుపచ్చలారని బాలుడు దుర్మరణం చెందాడు. గురువారం మేడిపల్లిలోని వీఎస్ఆర్ ఇటుక బట్టీలో ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం..ఒడిశా రాష్ట్రం బరాగర్ జిల్లా పదాన్‌పల్లికి చెందిన దశరత్ పోప్, సారతి పోప్ దంపతులు కుటుంబసభ్యులతో కలిసి మేడిపల్లిలోని వీఎస్ఆర్ ఇటుక బట్టీలో పనిచేసుకుంటూ ఇక్కడే నివసిస్తున్నారు. వీరికి కుమారుడు నిఖిల్ (18నెలలు) ఉన్నాడు. అయితే కొంతకాలం కిందట భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో దశరత్ పోప్ ఒడిశాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి సారతిపోప్ అమ్మ, సోదరితో కలిసి ఇక్కడే పనిచేసుకుంటూ ఉంటున్నది. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆమె కొడుకు నిఖిల్ బట్టీ పక్కన గల స్థలంలో ఆడుకుంటున్నాడు. ఈసమయంలో ఇటుకలను తరలిస్తున్న ట్రాక్టర్ నిఖిల్‌ను ఢీకొన్నది. బాలుడి తలకు బలమైన గాయం కావడంతో జగిత్యాల దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడు మృతిచెందినట్లు నిర్ధారించారు. అయితే డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి తన కొడుకును పొట్టనబెట్టుకున్నాడని తల్లి సారతిపోప్ కన్నీరుమున్నీరైంది. ఆమె ఫిర్యాదు మేరకు ఇటుక బట్టీల ఓనర్, ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎల్వోసీ అందజేత

పెగడపల్లి , జూన్ 6: పెగడపల్లి మండలం ల్యాగలమర్రి గ్రామానికి చెందిన లక్ష్మి కుటుంబానికి గురువారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రూ.1.30 లక్షల ఎల్వోసీ అందజేశారు. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ దవాఖానలో చికిత్స తీసుకుంటోంది. ఆమె వైద్య సేవలకు ప్రభుత్వ విప్ ఎల్వోసీ అందజేశారు.

కోరంలేక సమావేశం వాయిదా

ధర్మపురి,జూన్ 6 : ధర్మపురి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదా పడింది. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి మాత్రమే హాజరయ్యారు. మిగతా సభ్యులు హాజరుకాకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో రవీందర్ ప్రకటించారు.

రాయికల్: తాట్లవాయిలో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పెగడపల్లి : సుద్దపల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్లు

ధర్మపురి: బుగ్గారంలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఊరూరా ఉపాధ్యాయుల 'బడిబాట'

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గురువారం ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీలు తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచితంగా మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు అందజేస్తామన్నారు. బడీడు పిల్లలందరూ బడిలో ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వీవోఏలు పాల్గొన్నారు.

-ధర్మపురి/కొడిమ్యాల/రాయికల్/పెగడపల్లి/మేడిపల్లి/సారంగాపూర్/కోరుట్ల రూరల్/మల్యాల/జగిత్యాల రూరల్/కథలాపూర్, జూన్ 6

కథలాపూర్ : దూలూర్‌లో బడిబాట కార్యక్రమంలో విద్యార్థి అడ్మిషన్ తీసుకుంటున్న ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు

కొడిమ్యాల : బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

సారంగాపూర్ : రేచపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు

కోరుట్ల రూరల్ : గుమ్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు,మహిళలు

ఇరుముడి ఆదాయం రూ.2.89 లక్షలు

కొండగట్టు అంజన్న ఆలయంలో ఇరుముడులు విప్పి ముడుపులు లెక్కిస్తున్న సిబ్బంది, సేవాసమితి ట్రస్ట్ సభ్యులు

మల్యాల, జూన్ 6 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో నిర్వహించిన హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలకు వచ్చిన దీక్షాపరులు సమర్పించిన ఇరుముడులను గురువారం విప్పి లెక్కించగా ఆలయానికి రూ.2,89 లక్షలు సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. వీటితో పాటు ఇరుముడులలోని కొబ్బరి కాయలు, బియ్యం, రుద్రాక్ష మాలలకు త్వరలోనే టెండర్ నోటిఫికేషన్ జారీ చేసి అమ్ముతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, శ్రీనివాసశర్మ, సిబ్బంది చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, జెమిని శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, లక్ష్మీరాజం, సంపత్ గౌడ్, ఏఎస్ఐ రమణారెడ్డి, స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సాగు ప్రణాళికపై రైతులకు శిక్షణ

మాట్లాడుతున్న వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత

జగిత్యాల టౌన్, జూన్ 6 : పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో రాయికల్ మండలం అల్లీపూర్‌లోని రైతు వేదికలో వానకాలం పంటల సాగులో ముందస్తు ప్రణాళికపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డీ శ్రీలత వరి, మొక్కజొన్న, పత్తి, కంది, పెసర పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. డాక్టర్ ఎన్ బలరాం వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యంపై వివరించారు. డాక్టర్ పీ రవి సుస్థిర వ్యవసాయంతో నేల పరిరక్షణ, మట్టి పరీక్ష ఆవశ్యకతలను వివరించారు. డాక్టర్ పీ మధూకర్ వానకాలంలో అనువైన వరి విత్తనాలు, విత్తనోత్పత్తి గురించి తెలిపారు. డాక్టర్ డీ ఏ రజినీదేవి ముందస్తు అంచనా ధరల సమాచారాన్ని రైతులకు తెలియజేశారు. డాక్టర్ కే స్వాతి పసుపు, మామిడి పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు, కొమ్మలు కత్తిరింపులపై వివరించారు. బీ శ్రీలక్ష్మి ముందస్తు వాతావరణ సమాచారాన్ని వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి వాణి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను రైతులు పాటించాలని సూచించారు. ఇక్కడ ఏఈవోలు, రైతులున్నారు.

రాయికల్, జూన్ 6 : పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం దత్తత గ్రామమైన రాయికల్ మండలంలోని అల్లీపూర్‌లో గురువారం వానకాలం పంటల సాగులో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బీ వాణి మాట్లాడుతూ, పంటల సాగుకు ముందుగా పచ్చి రొట్టను సాగు చేసి భూమిలో కలియ దున్నడం ద్వారా నేలకు సేంద్రియ పదార్థం అందుతుందన్నారు. అనంతరం పొలాస శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, మొక్కజొన్న పంటలో ఎండు తెగులు నివారణకు వేసవిలో లోతైన దుక్కులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మధూకర్, రజినీ, వ్యవసాయ విస్తరణాధికారి సృజన, రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో భారీ వర్షం

భారీ ఈదురుగాలులకు రేకులషెడ్డుపై పడిన తాటిచెట్టు

జగిత్యాల టౌన్, జూన్ 6 : జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం నమోదైంది. జిల్లా కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలైన మార్కండేయనగర్, సాగరమ్మ వీధి, టవర్‌సర్కిల్, గంజ్ రోడ్, తహసీల్ చౌరస్తాల్లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో మురుగుకాలువల్లోని నీరు పొంగి రోడ్లన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై చెట్లకొమ్మలు విరిగిపడి వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎండ వేడిమికి ఉక్కపోతతో ఇండ్లకే పరిమితమైన జనం వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

సారంగాపూర్, జూన్ 6 : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురు, గాలులతో ఉరుములు మెరుపుల శబ్దాలతో వర్షం కురిసింది. రుతుపవణాల రాకతో వాతావరణంలో మార్పులు వచ్చి ఆకాశం మబ్బులతో నిండిపోయి వర్షం కురుస్తుంది. భారీ ఈదురుగాలులకు మండలంలోని లచ్చనాయక్ తండాలో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. రెండుగంటల పాటు విద్యుత్ అంతరాయ ఏర్పడింది. అధికారులు మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

రేకులషెడ్డుపై విరిగిపడిన తాటిచెట్టు

జగిత్యాల రూరల్, జూన్ 6 : జగిత్యాల రూరల్ మండలంలోని రఘురాముల కోటలో గురువారం భారీ ఈదురుగాలులకు దండె రఘుకు చెందిన రేకులషెడ్‌పై తాటిచెట్టు విరిగి పడింది. ఈ ఘటనలో బాత్‌రూం గోడ కూలిపోగా తులుపు ఊడిపడిపోయింది. పైకప్పు దెబ్బతిన్నది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి అందుబాటులోకి సెక్షన్ అధికారులు

జగిత్యాల, జూన్ 6 : జిల్లా పరిధిలోని 35 సెక్షన్ల పరిధిలో, భారీ వర్షాల వల్ల, విద్యుత్ సంబంధిత సమస్యలు ఏర్పడినప్పుడు, వినియోగదారులు సంప్రదించడానికి సెక్షన్ అధికారులు అందుబాటులో ఉంటారని ఎస్ఈ జీ సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సంబంధిత ఫోన్ నంబర్లలో విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి సంప్రదించాలని సూచించారు. వినియోగదారులు, రైతులు అనధికారకంగా విద్యుత్ సంబంధిత పనులు చేయవద్దని కోరారు.

సెక్షన్ అధికారుల(ఏఈ) ఫోన్ నంబర్ల వివరాలు

జగిత్యాల టౌన్ అసిస్టెంట్ ఇంజినీర్ 94408 11462
జగిత్యాల టౌన్-2 94408 11463
జగిత్యాల టౌన్-3 79010 45322
చల్‌గల్ పరిధి 94408 11467
పొలాస 94910 58667
రాయికల్ 94408 11468
ఒడ్డెలింగాపూర్ 94408 51083
సారంగాపూర్ 94408 11470
బీర్‌పూర్ 79016 78209
ధర్మపురి 94408 11469
నేరెళ్ల 94408 14976
రాజరాంపల్లి 83339 23893
వెల్గటూర్ 94408 11486
మల్యాల 94408 11473
రామన్నపేట 83339 23893
పూడూర్ 94408 11474
కొడిమ్యాల 79016 78206
పెగడపల్లి 94408 11475
బతికెపల్లి 79010 45339
గొల్లపల్లి 94408 11472
చిల్వాకోడూర్ 8333923884
మెట్‌పల్లి డివిజన్ పరిధిలో..
మెట్‌పల్లి టౌన్ 94408 11479
మెట్‌పల్లి టౌన్ 8333923891
మెట్‌పల్లి రూరల్ 94408 11481
మెడిపల్లి వెస్ట్‌లో 79010 92687
మల్లాపూర్‌లో 94408 11482
రాఘవపేటలో 79016 78207
కోరుట్ల టౌన్-1 94408 11476
కోరుట్ల టౌన్-2 79010 45358
కోరుట్ల రూరల్ 94408 11477
కథలాపూర్ 94408 11478
అంబారిపేట 79010 45427
మేడిపల్లి 94408 11471
మన్నెగూడెం 8333923892

టిప్పర్లను అడ్డుకున్న ముదిరాజ్‌లు

కొడిమ్యాల, జూన్ 6: మండలంలోని నమిలికొండలోని పాలిపెల్లి చెరువులో మట్టి తీస్తుండగా ముదిరాజ్‌లు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు పొందిన దానికంటే ఎక్కువగా మట్టిని తీసి చేపల పెంపకానికి వీలు లేకుండా చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ముదిరాజుల ఉపాధి దెబ్బతీయకుండా అనుమతుల మేరకే మట్టి తీసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ ముదిరాజ్ కులస్తులు కసాని లక్ష్మీరాజం, రాంచంద్రం, శ్రీనివాస్, ఆనందం, మహేందర్, భూమయ్య, జలందర్, తదితరులున్నారు.

గోరంత సాయం.. కొండంత అండ

- దివ్యాంగురాలికి ఆర్థిక సాయం కోసం అవోపా జిల్లా అధ్యక్షుడు వాట్సాప్ పోస్టు
- సమకూరిన రూ.70 వేలు
- అదనపు ఎస్పీ వినోద్ కుమార్ చేతుల మీదుగా అందజేత

నగదును దివ్యాంగురాలికి అందిస్తున్న అదనపు ఎస్పీ

జగిత్యాల, జూన్ 6 : మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన యాంసాని భాగ్యలక్ష్మి నిరుపేద దివ్యాంగురాలు. గుడ్డివాడైన ఆమె భర్త లక్ష్మణ్ 2007 సంవత్సరంలో చనిపోయాడు. పిల్లలు, తల్లిదండ్రులు, నా అనే వారు ఎవరూ లేరు. ఇల్లు లేదు, జాగా లేదు, ఒక కాలు లేదు, చేతిలో చిల్లి గవ్వ లేదు, ఈ క్రమంలో ఆర్థిక సహాయం కోసం అవోపా జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ కోరింది. శ్రీనివాస్ తాను నడిపిస్తున్న వాసవి సేవాదళ్ -జగిత్యాలకు సంబంధించి రెండు వాట్సాప్ గ్రూపుల ద్వారా విషయం తెలిపాడు. దీంతో పలువురు ఆర్థిక సాయం చేయగా రూ 70.వేలు సమకూరాయి. ఈ నగదును గురువారం అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ చేతుల మీదుగా యాంసాని భాగ్యలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళా దివ్యాంగురాలికి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన రాజేశుని శ్రీనివాస్‌ను అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం

బెల్టుల ప్రదానం తర్వాత విద్యార్థులతో జడ్జి నీలిమ

జగిత్యాల, జూన్ 6 : కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, అందరూ నేర్చుకోవాలని జగిత్యాల సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జీ నీలిమ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం వేసవి శిక్షణ శిబిరంలో కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జీ నీలిమ ముఖ్య అతిథిగా హాజరై చీఫ్ ఎగ్జామినర్ లింగయ్యతో కలిసి విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈసందర్భంగా జడ్జి నీలిమ మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేసుకోకుండా ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఇక్కడ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల కాంతారావు ఉన్నారు.

అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

శివగణేశ్, జన్‌పాల్

మారుతీనగర్, జూన్ 7 : మెట్‌పల్లి గురుకుల పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో ఉత్తమ ప్రతిభ చూపారు. పదవ తెలంగాణ రాష్ట్ర సీనియర్, యూత్ అండ్ కిడ్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌ను హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. గురువారం అండర్-8 విభాగంలో 80 మీటర్ల పరుగు పందెంలో శివ గణేశ్, అండర్-14 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో జన్‌పాల్ ఉత్తమ ప్రతిభను చూపినట్లు గురుకుల పాఠశాల పీఈటీ ప్రశాంత్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పల్లవి అభినందించారు.

రైలును పొడిగించాలని ఆర్డీవోకు వినతి

ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కోరుట్ల, జూన్ 6: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్‌కు ముంబై తెలంగాణ బహుజన ఫోరం నాయకులు వినతి పత్రం అందజేశారు. వలసజీవుల వేసవి సెలవుల దృష్ట్యా సీఎస్‌టీఎం ప్రత్యేక రైలు సేవలను మరిన్ని రోజులు పొడిగించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. అజంతా ఎక్స్‌ప్రెస్ రైలును మన్మాడ్ నుంచి ముంబాయి వరకు, రాజ్యరాణి, పాన్వెల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నాందేడ్ నుంచి పెద్దపల్లి వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు హేమంత్‌కుమార్, అజయ్, అశోక్, ఆరుష్, తదితరులున్నారు.

ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలి

మేడిపల్లి, జూన్ 6 : ప్రజలతో అధికారులు స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ తెలిపారు. మేడిపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ దోనకంటి ఉమాదేవి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు విత్తనాలను అందించాలన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించే కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- మండల వ్యవసాయాధికారి దీపిక

ఇబ్రహీంపట్నంలో ఎరువులు, విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయాధికారి దీపిక

ఇబ్రహీంప ట్నం, జూన్ 6 : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి దీపిక అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు అమ్మక్కపేట గ్రామంలో పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, దుకాణంలో ఉన్న నిల్వలు, విత్తనాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఆమె వెంట వ్యవసాయ విస్తీర్ణాధికారి నరేశ్ ఉన్నారు.

అధిక ఫీజులవసూలుపై చర్యలు తీసుకోవాలి

కథలాపూర్, జూన్ 6 : జిల్లాలో విద్యార్థుల వద్ద ప్రైవేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్ గౌడ్ కోరారు. గురువారం కథలాపూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాలల పనుల పరిశీలన

రాయికల్, జూన్ 6 : రాయికల్ పట్టణంలోని ఉర్దూ మీడియం, వడ్డెర కాలనీ, ఇంద్రానగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను ఇరిగేషన్ ఈఈ నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులను పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో డీఈ భాస్కర్, ఏఈ వినయ్ కుమార్, చాంద్ పాషా పాల్గొన్నారు.

కాలభైరవస్వామికి ప్రత్యేకపూజలు

కోరుట్ల రూరల్, జూన్ 6 : చిన్నమెట్‌పల్లి శివారులోని గుట్టపై గల శ్రీ మహాకాలభైరవస్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చక్రపాణి ఆధ్వర్యంలో శ్రీ మహాకాలభైరవస్వామికి అభిషేకాలుచేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కథలాపూర్, జూన్ 6 : కథలాపూర్ శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ గురువారం తెలిపారు. పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ కనిపించడంతో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.